

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

సోమవారం,14 ఏప్రిల్ 2025 8

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా


## డాక్టర్ ఏ.వీ.రెడ్డి నాయుడు

# స్మారక ఉపన్యాసం

### ఘనంగా నివాళులర్పించి...ఆదర్శంగా విలువైన సేవలు కొనసాగించాలని సంకల్పం






**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో** : 2025 ఏప్రిల్ 13న కాకినాడ శ్రీరస్తు కన్వెన్షన్‌లో RAMCOSA - IMA CME మరియు మొదటి డా.ఏ.వి.రెడ్డినాయుడు స్మారక ఉపన్యాసం ఎంతో వైభవంగా, భావోద్వేగ భరితంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి విశేష ఆకర్షణగా నిలిచింది డా. ఏ.వి.రెడ్డి నాయుడు స్మారక ఉపన్యాసం. వైద్య రంగంలో తన విశిష్ట సేవలతో చిరస్మరణీయులైన డాక్టర్‌ని స్మరించుకుంటూ,ఈఉపన్యాసాన్ని ఆవిష్కరించారు. ప్రత్యేకత ఏమంటే, ఈస్మారక ఉపన్యాసాన్ని ఆయన కుమారుడు మరియు రామ్‌కోసా కార్యదర్శి డా.ఆదిత్య సత్యప్రసన్న,ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరోలాజిస్ట్, స్వయంగా నిర్వహించారు. ఇది తండ్రికి అర్పించిన అద్భుతమైన కృతజ్ఞతారూపమైన నివాళిగామారింది. ఈకార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఐఎంఏ ప్రెసిడెంట్ డా.మోకా పవన్ కుమార్, కార్యదర్శి డా.చిట్ల కిరణ్, ట్రెజరర్ డా.రామకృష్ణ,ఇండియన్ రిససిటేషన్ కౌన్సిల్ చైర్మన్ డా.ఎస్.చక్రరావు,

- తరువాయి 2లో..

## జిల్లా స్థాయి డా.బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

-ఏప్రియల్ 14 సోమవారం ప్రభుత్వ సెలవు దినం...

పీజీఆర్ఎస్ 'మీ కోసం" నిర్వహించడం లేదు – జిల్లా కలెక్టర్ ప్రశాంతి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : డాబిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను పురస్కరించుకుని జిల్లా స్థాయి వేడుకలను స్థానిక నగరపాలక గోకవరం బస్టాండ్ వద్ద నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. డా బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ప్రభుత్వ శెలవు దినమును పురస్కరించుకుని పిజిఆర్ఎస్ –మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు చెయ్యడం జరిగిందని, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, రెవెన్యు డివిజనల్,మునిసిపల్, మండలస్థాయిలో "మీకోసం" కార్యక్రమం నిర్వహించడం లేదని తెలియ చేశారు.కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, వ్యయ ప్రయాసలకోర్చి రావద్దని కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు.



# జగన్ నెవర్ ఎగైన్..

## ఇదే నా నినాదం..

- ఏపీ మాజీ ఇంటిలెజెన్స్ ఛీఫ్ ఏబి వెంకటేశ్వరరావు
- కోడికత్తి శ్రీనుకు ఇంకా అన్యాయమే జరుగుతోంది
- జగన్ వెంట ఉన్నవారంతా ఆపార్టీని వీడాలి
- త్వరలోనే రాజకీయాల్లోకి వస్తున్నాను



**అమలాపురం,మేజర్‌న్యూస్:**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్మోహన్‌రెడ్డి ప్రజావ్యతిరేక విధానాలు వల్ల అనేక వ్యవస్థలు, ఎంతో మంది తీవ్రంగా నష్టపోయారని అందుకే ఇకపై జగన్ నెవర్ ఎగైన్ అన్నదే తన నినాదంతో ప్రజల్లోకివెళ్లనున్నట్లు ఏపీ మాజీ ఇంటిలిజెన్స్ ఛీఫ్ ఏ.బీ.వెంకటేశ్వరరావు అన్నారు.అమలాపురంప్రెస్‌క్లబ్‌లో ఆది వారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన పలు ఆసక్తికరమైన అంశాలు ప్రస్తావించారు. జగన్ మళ్లీ వస్తే రాష్ట్రఅధోగతి పాలవుతోందన్నారు.

- తరువాయి 2లో..

# ఘనంగా స్వామివారి శ్రీ పుష్పోత్సవం

## - ముగిసిన వెంకన్న కళ్యాణోత్సవాలు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఆదివారం రాత్రి ఘనంగా ముగిసాయి. పండితులు రాజేశ్వర వరప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో మేలుకొలుపు, నిత్యార్చన, హెూమం, బలిహరణ, ద్రవిడ వేద పారాయణం, నీరాజనం, ద్వాదశ ప్రదక్షణలు, ద్వాదశ పల ప్రసాద నివేదన తదితర కార్యక్రమాలను రమణీయంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని సుగంధ ద్రవ్య పరిమళ పుష్పాలతో అలంకరించిన ఉయ్యాలలో స్వామివారిని శయనింపచేసి స్వామివారి శ్రీ పుష్పోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండువుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తైదువులకు పసుపు కుంకుమలు ప్రసాద వితరణ చేశారు. డిప్యూటీ కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాలను తిలకించి పులకించారు. ఈసందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈసందర్భంగా డీసీ మాట్లాడుతూ ఉత్సవాలు జయప్రదం కావడానికి సహకరించిన ప్రజా ప్రతినిధులు,అధికారులు,దేవస్థానంసిబ్బంది, వైద్య, ఆరోగ్య, అగ్నిమాపక,ఆర్డబ్ల్యుఎస్, పారిశుద్ధ్య సిబ్బంది, పంచాయతీరాజ్, రెవెన్యూ సిబ్బంది తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.





# క్రీడాకారులను ప్రోత్సహిస్తాం - విప్ బొలిశెట్టి శ్రీనివాస్





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** ప్రతిభ ఉన్న క్రీడాకారులు పుట్టిన చోటే ఉండిపోకూడదని వారి ప్రతిభకు సానపెట్టే విధంగా క్రికెట్ లీగ్స్ నిర్వహించి వారిని ఉన్నత శిఖరాలకు చేరుకునే విధంగా ప్రోత్సహించేందుకు తాము ముందుంటామని తాడేపల్లిగూడెం విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలో గత 13 రోజులుగా నిర్వహిస్తున్న బొలిశెట్టి క్రికెట్ లీగ్ గవర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి బొలిశెట్టి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుకే పరిమితం కాకుండా క్రీడల పట్ల కూడా ఆసక్తి చూపించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అదేవిధంగా బొలిశెట్టి క్రికెట్ లీగ్ నిర్వాహకులు తోపాటు గొర్రెల లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూడా క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో తాడేపల్లిగూడెంలో క్రికెట్ స్టేడియం ఏర్పాటు వచ్చే ఏడాదిలోగా పూర్తి చేస్తామన్నారు. ప్రతిభగల క్రీడాకారులకు అవసరమైతే ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. 13రోజుల పాటు 44 టీములు పోటీ పోటీగా మ్యాచ్లో తలపడి క్రికెట్ లీగ్‌లో ఫైనల్‌కు చేరిన పందు లైన్స్ అజయ్ ఎలెవేన్స్ టీం సభ్యులను బొలిశెట్టి శ్రీనివాస్ అభినందించారు. బొలిశెట్టి క్రికెట్ లీగ్ నిర్వాహకులు బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ బీసీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడంలో చిన్న, కరీం, సలాం వారి మిత్ర బృందం ఎంతగానో కష్టపడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, మద్దాల మణికుమార్, నీలపాల దినేష్, గట్టెం నాని, దాగరపు శ్రీను, బైనపాలపు ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే అంబేద్కర్ జయంతికి భద్రతా చర్యలు





## – పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమాలు

**కైకలూరు,మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాల మేరకు, డీస్పీ శ్రవణ్ కుమార్ సూచనల ప్రకారం కైకలూరు రూరల్ సర్కిల్ లోని అన్ని పోలీస్ స్టేషన్లు, తమ తమ ప్రాంతాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద భద్రతా ఏర్పాట్లను సీసీటీవీలో యొక్క పర్యవేక్షణలో పటిష్టంగా నిర్వహించనున్నాయి.

అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులతో పోలీసు అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశాల్లో, ఉత్సవాలు శాంతి యుతంగా జరిపేందుకు తీసుకోవలసిన ముందు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా, విగ్రహాల వద్ద శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, మరియు సామాజిక సామరస్యం పై దృష్టి సారించాలని సూచించారు. పోలీసు శాఖ తరఫున యువతకు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పట్ల నిబద్ధంగా వ్యవహరించాలన్నారు. అన్ని కార్యక్రమాలు నియమ నిబంధనలకు లోబడి నిర్వహించాల్సిందిగా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తున్నది. ఈ కార్యక్రమంలో కైకలూరు రూరల్ సీఐ వి. రవికుమార్, కలిదిండి ఎస్ఐ, వెంకటేశ్వరరావు, మండవల్లి ఎస్ఐ, రామచంద్ర రావు, రూరల్ ఎస్సై రాంబాబు, ముదినేపల్లి ఎస్సై, భద్ర రావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# టీటీడీలో గోవులు మృతి అంటు వైసిపి నేతల దుష్ప్రచారం

## – కరుణాకర రెడ్డి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే చింతమనేని ధ్వజం

**పెదవేగి,మేజర్ న్యూస్:** ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ తీరు ఇంకా మారలేదనీ, టీటీడీలో గోవులు మరణించాయంటూ వైసిపి నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి వైసిపి చేస్తున్న కుట్రలో భాగమే ఈ అసత్య ప్రచారాలు అని, ప్రజలు ఇలాంటి వైసిపి కుట్రల నుంచి అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం ఎమ్మెల్యే పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వింతలు స్వీకరించి సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీ పై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ,మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారనీ అన్నారు. రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీ నీ అడ్డు పెట్టుకుని వైసిపి నాయకులు రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు అని,ఇది క్షమించరాని విషయం అని అన్నారు. గడిచిన 3



నెలల్లో వృద్ధాప్యం, వ్యాధులు వంటి కారణాలతో 40 ఆవులు మృత్యువాత పడడం జరిగింది అని,కరుణాకర రెడ్డి ప్రెస్ మీట్‌లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు టిటిడివి కాదు అని,ఎక్కడివో తెచ్చి వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీ పై, తద్వారా కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని ఎమ్మెల్యే ఆరోపించారు. టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్నందుకు చట్టపరమైన చర్యలు పోలీసువారు పరిశీలించాలనీ ఎమ్మెల్యే చింతమనేని రాష్ట్ర డిజిపిని కోరారు.

## డాక్టర్ ఏ.వీ.రెడ్డి నాయుడు స్మారక ఉపన్యాసం

మొదటిపేజి తరువాయి

రంగరాయ మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డా.విష్ణువర్ధన్, ఎన్టీఆర్ యూనివర్సిటీ అబ్జర్వర్ డా.ఎం.బి.ఆర్.శర్మ,రామ్‌కోసా ప్రెసిడెంట్ డా.ఆనంద్, రామ్‌కోసా కార్యదర్శి డా.ఆదిత్య, ట్రస్ట్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డా. పీ.వీ.నిషాంత్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డా.సి.వి.రావు, కార్డియోలాజీ నిపుణులు, Non-Invasive Testing for Myocardial Ischemia అనే అంశంపైప్రధాన ఉపన్యాసం ఇచ్చారు.శాస్త్రీయంగా, అనుభవాల పరంగా ప్రసంగం విశేషంగా ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో పాల్గొన్న అనేకమంది వైద్యనిపుణులు, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు డా.ఏ.వి.రెడ్డి నాయుడుకి నివాళులు అర్పించి,ఆయన్ను ఆదర్శంగా తీసుకొని సేవల పరంపరను కొనసాగించాలనే తీసుకున్నారు.

## జగన్ నెవర్ ఎగైన్.. ఇదే నా నినాదం..

మొదటిపేజి తరువాయి

త్వరలోనేతాను రాజకీయా ల్లోకి వస్తున్నట్లు వెంకటేశ్వరరావు ప్రకటించారు.తన జీవితంలో కాళ్లు, చేతులు ఆడినంత వరకు సమాజం కోసంపనిచేస్తానని తన రిటైర్మెంట్ పంక్షన్‌లో చెప్పానని, అదేకొనసాగిస్తానన్నారు. రాజకీయా ల్లోకి రావడం వెనుక ప్రజల మెరుగైన భవిష్యత్తుకోసం ప్రయత్నిస్తానన్నారు.**జగన్ పార్టీ విధ్వంసం సృష్టించింది..** గత అయిదేళ్లపాలనలో జగన్ పార్టీ విధ్వంసం సృష్టించిందని మాజీ ఏపీఎస్ అధికారి ఏ.బీ. వెంకటేశ్వరరావు అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం కోలుకోలేని దెబ్బతిన్నదని, ఆర్థిక, సామాజిక విధ్వంసం కొనసాగిందన్నారు. వైసీపీ వాళ్లకు సంఘంలో ఏమాత్రం గౌరవం లేదన్నారు. జగన్ ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్లీ రాకూడదని, ప్రజలు అయిదేళ్లూ ఎంతో పోగొట్టుకున్నారన్నారు. రాజకీయాలుఅంటే కేవలం సంపాదన అనుకునే వ్యక్తిత్వం ఉన్నవ్యక్తిజగన్ అంటూ విమర్శిం చారు. జగన్ ఒక మోనాస్టార్ అంటూ అక్రమాలు చేసేవారికి ఆయన పెద్దపీట వేశారని తెలిపారు.కులాలు,వర్గాలుగాప్రజలను విడదీశాడని, కేవలం తన స్వార్థం కోసం బలిపెడతాడని, ఇంతటి విపరీత మనస్తత్వం కలిగిన జగన్‌ను ఆయన వెంట ఉన్న నేతలు వీడాలని సూచించారు. తను ప్రస్తుతం ఏపార్టీలోనూ లేనని,అలా అని పార్టీ పెట్టే ఆలోచన కూడా లేదన్నారు.

**కోడికత్తి శ్రీనుకు అన్యాయం జరుగుతోంది..**

జనుపల్లి శ్రీనివాస రావు అలియాస్ కోడికత్తి శ్రీను జగన్ వీరాభిమాని అని, అయితే ఆయన కోసం బలి అయిన మొదటి వ్యక్తి కోడికత్తి శ్రీను అని అన్నారు. జగన్ అధికారంలో వచ్చేందుకు సానుభూతి కోసమే ఆయనపై దాడికి పాల్పడినట్లు శ్రీను విచారణలో తెలిపాడని, అయితే అయిదు సంవత్సరాలు జైలులో పెట్టించి అతని జీవితాన్ని నాశనం చేశాడని, ఇప్పటికీ కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకుంటున్నాడన్నారు. కోర్టుకు హాజరు కాకుండా, సాక్ష్యం చెప్పకుండా కేసును నీరుగార్చే యత్నం జగన్ చేస్తున్నాడన్నారు. కోడికత్తి శ్రీనుకు న్యాయస్థానంలో కూడా అన్యాయం జరుగు తోందన్నారు.కోడికత్తి శ్రీనుకు తన వంతు సహకారాన్ని అందిస్తా నన్నారు.తన అనుభవంతో నిలబెడతానని, జగన్ బాధితులకు అండగా ఉండడంతోపాటు జగన్ అక్రమాలు, అన్యాయాలు బట్టబయలు చేస్తానన్నారు.**జనన్ ఆస్తులన్నీ అక్రమమే..**విజ యసాయిరెడ్డి సహకారంతో రూ.25కోట్లుతో మొదలు అయిన సండూర్ పవర్ ప్రాజెక్టు నెడు రూ.759 కోట్లకు చేరిందని, ఆతరువాత సాక్షి ఛానెల్, భారతి సిమెంట్స్ ఇంకా అనేక అక్రమ కంపెనీలకు పెట్టుబడులు ఇప్పటికే బయటపడ్డాయని, మరిన్ని అక్రమాలు బట్టబయలవుతాయన్నారు. అయితే దీంట్లో తన ప్రయత్నాలకు అంతా సహకరించాలన్నారు. కోకొల్లలుగా ఉన్న జగన్ కేసులపై పోరాడతానన్నారు. జగన్ తనకు వ్యక్తిగతంగా నష్టం చేశాడు.. ఆ అకౌంట్ క్లోజ్ అయ్యింది.. జగన్‌పై పోరాడే విషయంలో వ్యక్తిగతమైనది ఏమీ లేదని, జగన్ సమాజానికి చేసిన కీడుపై మాత్రమే పోరాటం చేస్తానన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర దీపారాధన

**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** బిజెపి జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మండలంలోని సీతారాంపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర స్వచ్ఛత కార్యక్రమాలు చేసి దీపారాధన చేశారు. అంబేద్కర్ జన్మదినం సోమవారం కావడంతో ఆదివారం రాత్రి ఈ కార్యక్రమం చేపట్టాలని బిజెపి పార్టీ పిలుపునిచ్చింది. ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులపర్తి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలను నీళ్లతో కడిగి ముగ్గులు అలంకరించి సుద్ధి చేసి దీపారాధన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులుమారంపూడి రాము, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులుమారు బోయిన రామాంజనేయులు ,పట్టుపు ముఖేష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండ్యాల ప్రభాకర్ రావు మృతికి ఆర్ధిక వ్యవహారాలే కారణం



**కొవ్వూరు, మేజర్‌న్యూస్ :** దొమ్మేరు గ్రామ పుంత రోడ్లో గత నెల 26వ తారీఖున డ్రాగన్ ఫ్రూట్ తోటలో హత్యకు గురైన పెండ్యాల ప్రభాకర్ హత్య కేసును పోలీసులు చేధించారు.ఈ సందర్భంగా కొవ్వూరు సబ్ డివిజనల్ అధికారి జి.దేవకుమార్ తన కార్యాలయంలో ఆదివారం విలేకర్ల సమావేశంలో కేసు పూర్వాపరాలను, నిందితుల వివరాలను తెలిపారు.మార్చి 26వ తారీఖున నందమూరు నుండి దొమ్మేరు వెళ్ళు రోడ్డులో నీరుకొండ శేషగిరిరావు డ్రాగన్ ఫ్రూట్ తోటలో హత్య గావించబడిన పెండ్యాల ప్రభాకర్ రావు మృతికి ఆర్థిక వ్యవహారాలే కారణమన్నారు. ప్రభాకర్ హత్యలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని డీఎస్పీ తెలిపారు.డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం పోలవరం మండలంపాత పట్టిసీమగ్రామానికిచెందిన తాళ్లపూడి మండలం పెద్దేవంగ్రామ సచివాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న చుక్క రామ శ్రీనివాస్ ప్రధాన నిందితుడు కాగా, దొండపూడి గ్రామానికి చెందిన అంకోలు జగదీష్ దుర్గాప్రసాద్, పోలవరం గ్రామానికి చెందిన నోముల ప్రవీణ్ కుమార్‌లు హత్యలో పాలు పంచుకున్నారు.హత్య గావించబడిన పెండ్యాల ప్రభాకర్ రావు విస్టేజ్ కంపెనీ ఉత్పత్తుల వ్యాపారం చేస్తూ ఏజెంట్ల ద్వారా కంపెనీ ఉత్పత్తులు విక్రయిస్తూ ఉంటాడు. ముద్దాయి చుక్క రామ శ్రీనివాస్ 2024 డిసెంబర్ నెలలో మృతిని వద్దనుండి రెండు లక్షల 40 వేల రూపాయలు అప్పు తీసుకున్నాడు. బాకీ తీర్చమని మృతుడు చుక్క రామ శ్రీనివాస్ ను పలుమార్లు అడగడం జరిగినది. దీంతో ముద్దాయి చుక్క రామ శ్రీనివాస్ ప్రభాకర్ రావు పై కక్ష పెట్టుకుని ప్రభాకర్ రావు అడ్డు తొలగించుకుంటే అప్పు తీర్చనవసరం లేదని,తనకున్న క్రికెట్ బెట్టింగ్, ఇతర విలాసాల వల్ల అప్పులు పాలై పోవడంవల్ల హత్య చేస్తే ప్రభాకర్ ఒంటిపై ఉన్న బంగారాన్ని కూడా దోచుకుంటే తన కష్టాలు తీరుతాయని నిర్ణయించుకుని ఈ హత్య కు ప్లాన్ చేసాడు. మృతుడు ప్రభాకర్ ను పథకం ప్రకారం ఇంటి నుండి బయటకు రప్పించి మాయ మాటలతో నమ్మించి దొమ్మేరు పుంత వద్దకు తీసుకువెళ్లి తన వెంట తెచ్చుకున్న కత్తితో తలపైన, మెడ భాగంలోను విశక్షణ రహితంగా హత్య చేయడం జరిగింది. మృతుని ఒంటిపై ఉన్న బంగారపు నగలను తీసుకునే సందర్భంలో కుడి చేతికి ఉన్న బంగారు కడియం, నాలుగు బంగారు ఉంగరాలు తీయబోగా అవి రాకపోవడంతో మృతుని కుడి చేతిని కత్తితో గుత్తి వరకు నరికివేసి హత్యకు ఉపయోగించిన కత్తిని, నరికి వేసిన చేతి గుత్తును, తన వెంట తెచ్చుకున్న బ్యాగులో పెట్టుకుని అంకోలు జగదీష్ దుర్గాప్రసాద్ బండి మీద దొమ్మేరు, కాపవరం మీదుగా పోలవరం మండలం పాత పట్టిసీమ గ్రామంలోని అతని ఇంటికి వెళ్లిపోవడం జరిగినది. తర్వాత మూడో ముద్దాయి నోముల ప్రవీణ్ కుమార్‌తో కలిసి ముగ్గురు ముద్దాయిలు మృతుడు చేతి గుత్తు నుంచి బంగారాన్ని తీసివేసి, చేతి గుత్తిని, హత్యకు ఉపయోగించిన కత్తిని, మృతుడి సెల్ ఫోన్ ని, ముద్దాయి ధరించిన బట్టలను బ్యాగ్ లో పెట్టి గూటాల వద్ద గోదావరి నదిలో పడవేసారు. పోలీసులు తమదైన శైలి లో విచారణ జరిపి ఏప్రిల్ 12 మధ్యాహ్నం 12 గంటలకు పాత పట్టిసీమ గ్రామంలో మొదటి ముద్దాయి చుక్క రామ శ్రీనివాస్ ను కొవ్వూరు పట్టణ సీఐ పి.విశ్వం అరెస్ట్ చేయడం జరిగింది. ముద్దాయి నుండి 31.8 గ్రాముల బంగారు గొలుసును, 4.9 గ్రాముల బంగారు ఉంగరం, నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. రెండో ముద్దాయి అయినా అంకోలు జగదీష్ దుర్గాప్రసాద్ నుండి నేరానికి ఉపయోగించిన టీవీఎస్ రైడర్ మోటార్ సైకిల్ ను ఒక సెల్ ఫోన్ ను, మూడో ముద్దాయి నోముల ప్రవీణ్ కుమార్ నుండి ఒక సెల్ ఫోన్ ను స్వాధీన పరుచుకున్నారు.హత్యకు ఉపయోగించిన కత్తిని, మృతుడికి చెందిన ఒక సెల్ ఫోన్ ను గూటాల వద్ద గోదావరి నదిలో వెతికి స్వాధీన పరుచుకున్నారు. రెండో ముద్దాయి అంకోలు జగదీష్ దుర్గాప్రసాద్ కొయ్యలగూడెంలో ముత్తూట్ ఫైనాన్స్ లో తాకట్టు పెట్టిన ఒక కడియం ను, మూడో ముద్దాయి నోముల ప్రవీణ్ కుమార్ తాళ్లపూడి సిఎస్బి బ్యాంకులో తాకట్టు పెట్టిన 3 ఉంగరాలను రికవరీ చేయవలసి ఉన్నది.పక్కాప్లాన్‌తో ఏ విధమైన ఆధారాలు లేకుండా పెండ్యాల ప్రభాకర్‌ని హత్య చేసిన కేసుల్లో నిందితులైన ముగ్గురు ముద్దాయిలను ఎంతో చాకచక్యంగా, నూతన సాంకేతికతను ఉపయోగించుకుని అన్ని ఆధారాలతో పట్టుకున్న సిఐ లు పి. విశ్వం, కె. విజయబాబు, కొవ్వూరు టౌన్, రూరల్ ఎస్ఐ లు పి. రవీంద్ర, కె. శ్రీహరి, నిడదవోలు ఎస్ ఐ కె. జగన్మోహన్ రావు, సిబ్బందిని జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్, డీఎస్పీ జి.దేవకుమార్‌లో అభినందించారు.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం- పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ దేవస్థాన ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ,ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి,ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని),రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంలో 300 మందికి వైద్య సేవలు





**- రోగులు, వారి సహాయకులకు అన్నదానం**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజమహేంద్రవరం వారి అధ్వర్యంలో రంపచోడవరం మండలం సిరిగిందలపాడు గ్రామంలోని శ్రీ రామకృష్ణ మిషన్ వైద్యశాలలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ తలారి సుబ్బరావు, డాక్టర్ రాయుడు శ్రీనివాస్, డాక్టర్ దాసరి ఉమమహేష్, సిబ్బంది పాల్గొని సుమారు 300 మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజి తెలిపారు. వారిలో అవసరమైన 82మందికి రక్తపరీక్షలు, 6గురు కి థైరాయిడ్ పరీక్షలు, 4గురికి ఫిజియోథెరపీ చేసినట్లు స్వామీజి తెలిపారు. కాగా ఈ వైద్య శిబిరంలో భాగంగా పరమహంస యోగానంద నేత్రలయం వేమగిరి వారిచే ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. కంటి వైద్య శిబిరంలో 60మందికి కంటి పరీక్షలు చేసి 15మందికి కళ్లజోళ్లు అందించారు. కంటి ఆపరేషన్లు నిమితం 17మందిని వేమగిరి పరమహంస యోగానంద నేత్రాలయానికి తరలించారు. గిరిజన ప్రాంతంలో రామకృష్ణ మిషన్ అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్వామీజి విజ్ఞప్తి చేశార. ఈ వైద్య శిబిరంలో రామకృష్ణ మిషన్ మెడికల్ క్యాంప్ కో-ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, దాసరి పెద్ద అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరానికి హాజరైన రోగులకు, వారి సహాయకులకు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజి తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షునిగా చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** వైయస్సార్సీపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పార్టీని బలోపేతం చేసే దిశలో భాగంగా కోనసీమ జిల్లాకు యువకుడు ఉత్సాహవంతుడు ధైర్యశాలి అయిన కొత్తపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి నియమించడం ఆ పార్టీలో నూతనోత్తేజం నెలకొంది. కోనసీమ జిల్లాలో ఇప్పటికే బలమైన క్యాడర్ వైఎస్ఆర్సిపి పార్టీ కలిగింది. మొన్న ఎన్నికల్లో పార్టీ పరాజ్యమైనప్పటికిని 40 శాతం పైగా ఓటింగ్ రావటంతో పార్టీ క్యాడర్ కూడా బలంగా ఉండడంతో అధికార తెలుగుదేశం పార్టీ విధి విధానాలను ఎండగట్టడంలో పార్టీ క్యాడర్ను కాపాడుకోవడంలో పార్టీని బలోపేతం దిశలో నడిపించడానికి సరైన టైంలో సరైన నాయకుడు జగ్గిరెడ్డిగా భావించి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం సంతోషకరమని జిల్లాలోని వివిధ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం చిర్ల జగ్గరెడ్డిని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీ చింతా అనురాధ, రామచంద్రపురం నియోజకవర్గం ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్, మాజీ ఆముద చైర్మన్ గొల్లపల్లి దేవిడ్రాజు, ఎంపీపీ మార్గం గంగాధర్, మాగాపు చక్రవర్తి తదితరులు జగ్గిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేటి నుండి అగ్నిమాపక వారోత్సవాలు



పెద్దాపురం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశం రాష్ట్ర విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 20వ తేది వరకు పెద్దాపురం అగ్నిమాపక కేంద్రం పరిధిలో అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించబడునని ఏడిఎఫ్ఓ ఎం.శ్రీహరి జగన్నాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ మీ సేవయే మా కర్తవ్యం అనే నినాదంతో, అగ్ని సురక్షిత భారతదే శానికి ఐక్యమవ్వండి దృక్పదంతో ఈ అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఏడిఎఫ్ఓ ఎం.శ్రీహరి జగన్నాద్ తెలిపారు. దీనిలో భాగంగా అవగాహన కార్యక్రమాలు, ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## పశువులను రోడ్లపై వదిలితే యజమానిపై చట్టపరమైన చర్యలు

**- హెచ్చరించిన సిఐ సన్యాసి నాయుడు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** మండలానికి చెందిరాజవొమ్మంగి నుండి తంటికొండ వరకు నేషనల్ హైవేపై రాత్రులందు పశువులు ఉండడం వల్ల ఇటీవల కాలంలో నాలుగైదు ప్రమాదాలు జరిగాయని ఇప్పటికైనా యజమానులు పశువులను కట్టడి చేసుకోకపోతే వారిపైచట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక సిఐ ఎన్ సన్యాసినాయుడు హెచ్చరించారు. పశువులను రోడ్లపై ఉంచి రైతులు బాధ్యత రహితంగా వ్యవహరిస్తే పశువులను గోశాలకు తరలించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గేదెలను రాత్రులు హైవే పై వదిలి వేయడం వల్ల వాహన చోదకులకు కనిపించక తరసుగా ప్రమాదాలు జరుగుతున్నాయని రైతులు గమనించి పశువులను కట్టడి చేసుకోవాలని సిఐ కోరారు.

# రోటరీ చేయూతకు కూలర్ బహూకరణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** వేసవికాలం సందర్భంగా చల్లటి నీరును రోటరీ చేయూత భవన్‌లో ఆశ్రయం పొందుతున్న విద్యార్థులకు నిరంతరం అందించాలన్న ఆశయంతో రోటరీ గోల్డెన్ జూబ్లీ పూర్వాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది జి.వి. కృష్ణ ప్రకాష్ వాటర్ కూలర్‌ను బహూకరించారు. ఆదివారం కృష్ణ ప్రకాష్ లా ఛాంబర్‌లో రోటరీ చేయూత భవన్ విద్యార్థులు కృష్ణ ప్రకాష్ దంపతులిచే కూలర్‌ను అందుకున్నారని చేయూత సంస్థ కార్యదర్శి ఆలీమ్ మహమ్మద్ తెలిపారు. చేయూతలో ఆశ్రయం పొందుతూ విద్యను అభ్యసిస్తున్న సుమారు 50 మంది విద్యార్థులకు వేసవిలో చల్లటి మంచినీరు, చలికాలంలో వేడి మంచినీరు వచ్చే విధంగా ఉన్న మల్టీ పర్పస్ కూలర్‌ను అందజేయడం పట్ల ధన్యవాదాలు తెలుపుకున్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మొండి రవికుమార్ ఆధ్వర్యంలో ప్రతిరోజు ప్రత్యేక స్టడీ తరగతులను నిర్వహించడమే కాక స్వయంగా పరిశీలించడం మరియు విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతోందని ఆయన వివరించారు. ఇంటర్ ఫలితాలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో చేయూత సంస్థ ద్వారా సహాయం పొందిన విద్యార్థినీ విద్యార్థులు మంచి ఫలితాలను నమోదు చేసుకొని విరాళాలు అందించిన దాతల ఆశయాలను, సంస్థ నమ్మకాన్ని నిలబెట్టారని అలీమ్ చెబుతూ ధన్యవాదాలు తెలుపుకున్నారు. విద్య, వైద్య, క్రీడా, సేవా రంగాలతోపాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా చేయూతసంస్థ ద్వారా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. కూలర్ అందజేసిన ప్రముఖ న్యాయవాది జీవీ కృష్ణ ప్రకాష్ దంపతులకు ధన్యవాదాలు తెలుపుకున్నారు.

# నవోదయలో 'ఫౌండేషన్ డే'

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో గల పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయలో ఆదివారం నవోదయ ఫౌండేషన్ డే జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ డయబెటిక్ స్పెషలిస్ట్ మరియు జవహర్ నవోదయ ఫస్ట్ బ్యాచ్ పూర్వ విద్యార్థి డా.సిహెచ్.త్రినాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తాను నవోదయ విద్యాలయ స్టూడెంట్‌నని చెప్పుకోవడానికి చాలా గర్వంగా ఉందని తెలిపారు. విద్యాలయ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కె.రామకృష్ణయ్య మాట్లాడుతూ జిల్లాలో చాలా మంది విద్యార్థులకు ఈ నవోదయ విద్యాలయం ఉన్నత భవిష్యత్ ఇచ్చిందని తెలిపారు. విద్యాలయ ఎన్‌సిసి ఆఫీసర్ మరియు పిజిటి (ఇంగ్లీష్) సనపల సత్యనారాయణ మాట్లాడుతూ నవోదయ విద్యాలయాలు చదువుతో పాటు క్రమశిక్షణ మరియు జాతీయ సమైఖ్యత భావం, మైగ్రేషన్ పాలసీ ద్వారా పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, నవోదయ




విద్యార్థులు, విద్యార్థుల కుటుంబ సభ్యులు, ఆర్.సత్యనారాయణ, పిఇటి జి.ఎస్.మూర్తి, యుడిసి కె.వి.వి.ఎస్.నారాయణ, జె.ఎస్.ఎ.గోకా నాగేశ్వరరావు, ఆర్ట్ టీచర్ పృధ్వీకృష్ణ, జె.ఎస్.ఎ. వినీత మౌర్య, బి.ప్రసాద్, ఇసిపి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్మోహిని కేశవస్వామి శ్రీ పుష్పోత్సవం

**- ముగిసిన కళ్యాణోత్సవాలు**



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రంర్యాలి శ్రీజగన్మోహిని కేశవస్వామివారి దివ్యకళ్యాణ మహెూత్సవాలు ఆదివారం రాత్రిశ్రీపుష్పోత్సవంతో ఘనంగా ముగిశాయి.ఇందులో భాగంగా పండితులు శ్రీనివాసుల వెంకటాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు సహస్రనామార్చన,కుంకుమార్చన, బలిహరణ, నీరాజనం మంత్రపుష్పం, వేదపారాయణం, ద్వాదశ ప్రదక్షణం,ప్రసాద నివేదన తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిం చారు.స్వామివారికి ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాలను తిలకించి పులకించారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో కామర్స్ ఫెస్ట్ - ఆరా - 2025



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కళాశాల కామర్స్ విభాగం విద్యార్థులు ఆరా–2025 కామర్స్ ఫెస్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ముందుగా ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు చేతుల మీదుగా ఆరా–2025 బ్రోచర్ను విడుదల చేశారు.అనంతరం డాక్టర్ బిఈవిఎల్ నాయుడు మాట్లాడుతూ కామర్స్ విభాగం విద్యార్థులు గత దశాబ్దకాలంగా ప్రతి ఏటా "ఆరా" కామర్స్ ఫెస్టు నిర్వహిస్తున్నామని అన్నారు . విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలతో పాటు నిర్వహణ సామర్థ్యం సమయపాలన పెరుగుతుందని తెలిపారు. తమ కళాశాలలో కామర్స్ విద్యార్థులు 95 శాతానికి పైబడి ఉద్యోగాలు సాధించారని అన్నారు.సైన్స్ విద్యార్థులతో పోటీపడి కామర్స్ విద్యార్థులు ఈ రకమైన విజయాలు సాధించడానికి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ అబ్దుల్ అజీజ్ హాజరయ్యారు. విద్యార్థుల్లో సాఫ్ట్ స్కిల్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మూడో సంవత్సరం డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఇంటర్వ్యూల్లో మెలకువలు గురించి తెలియజేశారు. ముఖ్య అతిథి అబ్దుల్లాజీస్ గారి చేతుల మీద కామర్స్ మ్యాగజైన్ విడుదల చేశారు. విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థ అధినేత డాక్టర్ ఎన్ శేషారెడ్డి, డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సి సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి అభినందించారు.ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి ఎస్ ఏజీ అలీ, స్రవంతి, నరసింహారావు తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం,మేజర్‌న్యూస్ : వైద్యం ఖర్చుల నిమిత్తం నియోజకవర్గంలోని పలు గ్రామాలనుంచి దరఖాస్తు చేసుకున్న పలువురికి రామచంద్రపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని క్యాంప్ కార్యాలయం వద్ద ఆదివారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చెక్కులు పంపిణీ చేశారు. రామచంద్రపురం వెల్ల గ్రామానికి చెందిన తిర్రి గంగాభవానికి 43,400 రూపాయలు; కే.గంగవరం మండలం కూళ్ళ గ్రామానికి చెందిన తడల అనంతలక్ష్మికి 18000 రూపాయలు; కాజులూరు మండలం సెలపాక గ్రామంకు చెందిన నల్లమిల్లి వీరలక్ష్మికి 2,79,142 రూపాయలు; కే.గంగవరం మండలం కే.గంగవరం గ్రామంనకు చెందిన యన్.రామకృష్ణకు 30,000 రూపాయలు; రామచంద్రపురం మండలంనరసాపు రపుపేట గ్రామంనకు చెందిన డి.లక్ష్మీపతికి 35,205రూపాయలు, మొత్తం 4,05,747 రూపాయలు లబ్ధిదారులకు అందజేశారు.

## ఇంటర్ పరీక్ష ఫలితాలలో ప్రగతి విద్యార్థుల హవా




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ ఫలితాలలో స్థానిక ప్రగతి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారని ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ నూతలపాటి పూర్ణచంద్రరావు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని పిల్లా హర్షిని జూనియర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 465 మార్కులు, జూనియర్ బై. పీ. సి విభాగంలో జి తేజస్వి 440 మార్కులకుగాను 433మార్కులు మార్కులు సాధించారని తెలియజేశారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో %చీ%. రమేష్ 1000 మార్కులకు గాను 985 సాధించారని తెలియజేశారు.

జూనియర్ ఎంపీసీ విభాగంలో 465,463,463, 462,462,462, 462,462,462,461, 460 మార్కులు ఆ పైన 16 మంది సాధించి రికార్డు సృష్టించారని అన్నారు. ఈ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రగతి విద్యాసంస్థల ఏజీఎం సాధినేని అనిల్ బాబు , జూనియర్ కాలేజీ ఏవో సి. హెచ్. ఆర్ సత్యనారాయణ, ప్రిన్సిపల్ జి. నాగబాబు స్వీట్లు పంచి ఆనందాన్ని వ్యక్తం చేశారు. రానున్న విద్యా సంవత్సరంలో కూడా అత్యున్నత మార్కులు సాధించి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అత్యంత వైభవంగా శ్రీ సత్యదేవుని రథోత్సవం



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లాఅన్నవరంప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరవెంకటసత్యనారాయణ స్వామి వారిసన్నిధిలో ఆదివారంశ్రీ స్వామి వారి రథోత్సవసేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులు టికెట్ తీసుకుని స్వామివారిరథ సేవలో పాల్గొన్నారు.భక్తులు గ్రామస్తులు రథంతోపాటు రాజగోపురం చుట్టూ ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ రథో త్సవ సేవలో ఆలయ వేద పండితులు, ఆలయ అర్చకులు,అర్చకులు, దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు దంపతులు, ఏఈఓ కొండలరావు, పిఆర్ఓ దామెర్ల కృష్ణారావు,ఆలయ సూపర్డెంట్లు సుబ్రహ్మణ్యం, సతీష్,సూపర్డెంట్ ఐవి రామారావు, పిఆర్ఓ విభాగం గణపతి,పెద్దింటి తలుపులయ్య ,దేవస్థానం అధికారులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్యలపై దశలవారీ పోరాటం




– హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

– ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి తీవ్ర ఆవేదన

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం, ఎన్నికల హామీలను అమలు చేయడంలో కుటమి ప్రభుత్వం విఫలం చెందిందని, బాబు మెగా డీఎస్సీ ఎక్కడ, 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయం అనుభవం కలిగిన మీరే మాట ఇచ్చి మాట తప్పుతారా అని అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు ప్రశ్నించారు. అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కాకినాడ జిల్లా ముఖ్యుల సమావేశం స్థానిక ఎస్‌టియూ విద్యాభవన్‌లో జిల్లా ఉపాధ్యక్షులు వీరబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పరుచూరి రాజేంద్ర బాబు మాట్లాడుతూ యువగలం పాదయాత్ర సమయంలో ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లు నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, మెగా డీఎస్సీ మీద తొలి సంతకం చేస్తామని, వచ్చిన ఆరు నెలల్లో నిరుద్యోగ భృతి ఇవ్వడంతోపాటుగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయంగా 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి నిరుద్యోగుల ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చినటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కూటమి పెద్దలు నేడు నిరుద్యోగులకు ఇచ్చినటువంటి మాటను మరచారని, 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగినటు వంటి చంద్రబాబు నాయుడు తన మేనిఫెస్టోలో చెప్పినటువంటి, ప్రచురించినటువంటి మాటలను నేడు మరచిపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.మెగా డీఎస్సీ పేపర్లకే పరిమితమైందని, ఆరు నెలలు గడుస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కాలేదని, వేలాదిమంది నిరుద్యోగ యువత ఉద్యోగాల నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందో తెలియక మెడల్లో తాళిబొట్లు అమ్మి మరీ కోచింగ్ సెంటర్లో విద్యను అభ్యసిస్తున్నారని, ఉద్యోగాలు వస్తాయో రావో అనేటువంటి భయాందోళనలతో ఆత్మహత్యలకు పాల్పడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకి తెలియడం లేదా అని చెప్పి విమర్శించారు. అందరికి ఉద్యోగాలు కల్పిస్తామని చెబుతూనే గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వాల్లో పనిచేసినటువంటి అనేకమంది నిరుద్యోగులు నిరుద్యోగుల్ని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల నుండి పీకేస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా 15,500 మంది గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ మద్యం షాపులలో వివిధ స్థాయిల్లో పనిచేశారని, నేడుకోటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వారిని రోడ్డున పడేసిందని, ఉగాది సందర్భంగా తీపి కబురు చెబుతున్న వాలంటీర్లకు పదివేల రూపాయలు వేతనం ఇస్తాం ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నేడు 2,60,000 మంది వాలంటీర్లను రోడ్డు మీద పడేశారని, నిరుద్యోగ భృతి ఇంతవరకు ప్రకటించకపోగా, నిరుద్యోగ భృతికి అనేక అంశలు పెడతామని లీకులు చేస్తూ నిరుద్యోగులను భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని, అమరావతి రాజధాని ప్రాంతాన్ని ఫ్రీజ్వన్ గా ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో ఉన్నటువంటి నిరుద్యోగులకు అమరావతి రాజధాని ప్రాంతంలో ఇచ్చేటటువంటి ఉద్యోగాల్లో అవకాశం కల్పిస్తూ నోటిఫికేషన్ విడుదల చేయాలని, కడపలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధ్యాయులు కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, అందరికీ నైపుణ్యం కలిగినటువంటి విద్యా, మెరుగైన వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఏఐవైఎఫ్ పోరాడుతుందని, ఈ నేపథ్యంలో మే 15 నుండి 18 వరకు తిరుపతిలో 17వ జాతీయ మహాసభలు జరుగుతున్నాయని, మహాసభ ప్రారంభ సందర్భంగా మే 15న యువకులతో యువజన ప్రదర్శన, బహిరంగ సభ, 16,17,18 తేదీల్లో జరిగే ప్రతినిధుల సభ యువజనకు ప్రతినిధులు పాల్గొంటున్నారనీ తెలిపారు. 17వ జాతీయ మహాసభల్లో, నేషనల్ భగత్ సింగ్ ఎంప్లాయిమెంట్ యాక్ట్, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు, ఎన్నికల సంస్కరణలు, సమగ్ర యువజన విధానం, నూతన పరిశ్రమల ఏర్పాటు, స్థానిక యువతకు ఉపాధి, ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షణ, ప్రవేటీకరణకు వ్యతిరేకంగా, విశాఖ ఉక్కు పరిశ్రమ అభివృద్ధికి నిధులు, కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక నిధులు, ప్రైవేటీకరణ రిజర్వేషన్ నిధులు, రాజధాని ప్రాంతాన్ని ఫ్రీజోన్ చెసి ఉద్యోగ అవకాశాలు 26 జిల్లాల నుండి నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని, రాజధాని, పోలవరం నిర్మణానికి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు సమీకరించాలని, మతోన్మాదంకు వ్యతిరేకంగా, రాజ్యాంగ పరిరక్షణ, కార్పొరేట్ వ్యక్తుల నల్ల ధనం పునః పంపిణి చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీని వివిధ అంశాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రుపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్ల గీత, జిల్లా కార్యదర్శి వై.బాబి, సూరంపూడి నాని, ఇ.మధు, బోండా మైకేల్, పగడాలు నాని తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రెండ్స్ చారిటీ టీం చేయూత

– మంచానికే పరిమితమైన యువతికి రూ.50 వేల ఆర్థిక సాయం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం జగ్గయ్య చెరువులో నివాసం ఉంటున్న కేసబోయిన నవీన అనే అమ్మాయి గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతు 7 ఆపరేషన్లు జరిగి అటు ఆరోగ్య పరంగా ఇటు ఆర్థిక పరంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న గుడ్ ఫ్రెండ్స్ చారిటీ టీం సభ్యులు వారి గుడ్ ఫ్రెండ్స్ చారిటీ ద్వారా... సేకరించిన రూ. 50 వేల రూపాయల నగదు, రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించి తమ మానవసేవే మాధవసేవ అనే నినాదాన్ని చాటుకున్నారు. నవీన పరిస్థితిని చూసి ఆమెకు తదుపరి ఆపరేషన్ జరిగే సమయంలో తామంతా అండగా ఉంటామని ఆ కుటుంబ సభ్యులకు కొండంత ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడ్ ఫ్రెండ్స్ చారిటీ సభ్యులతో పాటు మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, సభ్యులు కొండెపూడి శంకర్రావు, అల్లవరపు నగేష్, రాయుడు శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన రూప అనూషా



**అనపర్తి, మేజర్ న్యూస్ :** అనపర్తికి చెందిన రూప అనూష కు గొప్ప అరుదైన గౌరవం లభించింది. హైదరాబాదులోని హెచ్ఐటిఎస్ ఇంజినీరింగ్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్న రూప అనూషా టీచింగ్ విభాగంలో కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. ఈ గౌరవాన్ని ఢిల్లీలోని సరోవర్ పోర్టికోలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు ప్రదానం చేశారు. రూప అనూషా తన పోస్ట్ గ్రాడ్యుయేషన్‌ను విశాఖపట్నంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయంలో పూర్తి చేశారు. డిగ్రీ చదువును రాజమండ్రిలోని ఎస్‌కేఆర్ మహిళా కళాశాలలో కొనసాగించారు. ఉన్నత విద్యలో సాధించిన ఈ గొప్ప విజయానికి పలువురు విద్యావేత్తలు, కుటుంబ సభ్యులు, మిత్రులు అభినందనలు తెలుపుతున్నారు. చిన్న వయసులోనే ఆమె ఈ విజయాన్ని తన తల్లిదండ్రులకు, గురువులకు అంకితమిస్తున్నట్టు తెలిపారు.

# ఐటీడీఏలో నేడు గ్రీవెన్స్ రద్దు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం ప్రభుత్వ సెలవు దినం పురస్కరించుకొని ప్రజాసమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) రద్దు చేసినట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం తెలియజేశారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం జరగాల్సిన గ్రీవెన్స్ జరగదని, కాబట్టి ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలందరూ వారి సమస్యలపై వినతులు ఇచ్చేందుకు సోమవారం ఐటీడీఏ కార్యాలయానికి రావద్దని ఐటిడిఏ పిఓ సింహాచలం విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని గిరిజన ప్రాంతంలో ప్రజలందరూ గమనించాలని ఐటీడీఏ అధికారులు సూచించారు.

# కొనసాగుతున్న శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరంలోని శ్రీ నారాయణ గిరి కొండపై శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ద్వారకాతిరుమల ఏలూరు జిల్లా వారి దత్తత దేవాలయమైన శ్రీ నారాయణగిరి వెంకటేశ్వరస్వామివారి దేవాలయం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో ఈనెల 11వ తేదీ నుండి 16వ తేదీ వరకు శ్రీ వెంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. 13వ తేదీ ఆదివారం ఉదయం చతుస్థానార్చన, హెూమము, పూర్ణాహుతి, నివేదన, తీర్థప్రసాదగోష్ఠి, సాయంత్రం చతుస్థానార్చన, హెూమము, పూర్ణాహుతి, నివేదన, బలిహరణ, నీరాజనం, తీర్థప్రసాదగోష్ఠి నిర్వహించారు. కాగా 14వ తేది సోమవారం ఉదయం చతుస్థానార్చన, హెూమము, పూర్ణాహుతి, ఎదుర్కోలు ఉత్సవం, నీరాజనం, తీర్థప్రసాదగోష్ఠి, సాయంత్రం చతుస్థానార్చన, హెూమము, పూర్ణాహుతి, వాహన సేవ, నివేదన, నీరాజనం, తీర్థప్రసాద గోష్ఠి నిర్వహిస్తారు. అనంతరం అదేరోజు రాత్రి7గంటలకు శ్రీ భూనీళా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామివారి కళ్యాణం జరుగుతుంది. 15వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుండి చతుస్థానార్చన, నిత్య హెూమము, నిత్య పూర్ణాహుతి, నివేదన, తీర్థప్రసాద గోష్ఠి, సాయంత్రం శ్రీ విష్ణు సహస్రనామార్చన అనంతరం స్వామివారి నిత్య హవనం, పూర్ణాహుతి, తీర్థప్రసాద గోష్ఠి, సాయంత్రం 4గంటలకు శ్రీ స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తారు. శ్రీ నారాయణగిరి కొండపై శ్రీవారి బ్రహ్మోత్సవాలు నిర్వహించే కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్నారని ఆలయ పురోహితులు అద్దంకి వెంకటేశ్వరరావు తెలియజేశారు.

# నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న వరం... భూముల క్రమబద్ధీకరణ చట్టం-2025

## - కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** నిరుపేదలకు భూముల క్రమబద్ధీకరణ చట్టం-2025 ఒక వరంగా మారిందని ఆదివారం ఒక ప్రకటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూ వివా దాలు, సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ చట్టాలు, నిబంధనల్లో సమూల మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం భావించి భూముల క్రమ బద్ధీకరణ పథకం-2025 ప్రవేశపెట్టిందన్నారు. పేద ప్రజలు ఎదుర్కొంటున్న భూ వివాదాలు, సమస్యల కోసం రెవెన్యూ చట్టాలు, నిబంధనల్లో మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం భావించి, సామాన్యులు ఎదుర్కొంటున్న అసైన్డ్ భూముల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని నిర్ణయించిందన్నారు. అమల్లో ఉన్న రెవెన్యూ చట్టాలు, వాటి నియమ నిబంధనల్లో తీసు కురావాల్సిన మార్పులు, సవరణలు రెవెన్యూ వ్యవస్థను మరింత సులభతరం చేయడం, ప్రజలకు చేరువ చేసే దిశగా కొన్ని మార్పులు తీసుకు వచ్చిందన్నారు. వ్యవసాయ భూమి వినియోగ మార్పిడి, కన్వర్షన్స్ తదితర పథకాలను మరింత బలోపేతం చేస్తూ, అసైన్డ్ భూముల చట్టం ప్రకారం భూములను ఫ్రీహోల్డ్ చేయడంలో పేద వర్గాల ప్రయోజనాలు కాపాడే కొత్త పాలసీని ఖరారు చేసిందన్నారు. జీవో నెంబర్ 30 ద్వారా రెవెన్యూ శాఖకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన మార్గదర్శకాలను విడుదల చేసిందనీ. ఈ జీవో ప్రధానంగా ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించినదన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించడం, ఆక్రమిత భూముల్లో నివాసం ఏర్పరచుకున్న వారికి ఊరట కల్పించడం జరుగుతుందన్నారు. 2019 అక్టోబర్ 15వ తేదీని కటాఫ్ డేట్‌గా ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ తేదీ కంటే ముందు ఆక్రమిత స్థలాల్లో నివాసం ఉంటేనే క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. క్రమబద్ధీకరణకు అర్హులు కాని భూ ములు అనగా మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లో నిర్దేశిత స్థలాలు, లేఅవుట్లు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, ఇతర జలవనరులకు సంబంధించిన స్థలాలకు ఈ ఉత్తర్వులు వర్తించవన్నారు. 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేయనున్నారన్నారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేర్ల పైనే జారీ చేస్తామని ప్రభుత్వం తెలిపిందన్నారు. భూముల క్రమబద్ధీకరణ పథకం-2025 పేరుతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆక్రమించుకున్న భూముల క్రమబద్ధీకరణకు మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణకు సంబంధించి గతంలో జారీ చేసిన ఉత్తర్వులన్నిటినీ పక్కన పెడుతూ జీవో నెంబర్ 30ను జారీ చేసిందన్నారు. ఈ జీవో ద్వారా ప్రభుత్వం పేదలకు ఒక ముఖ్యమైన అవకాశం కల్పించిందన్నారు. క్రమబద్ధీక రణకు 31.12.2025 లోపుగా గ్రామ,వార్డు సచివాలయంలో ధరఖాస్తు దాఖలు చేయాలన్నారు. గడువు తేదీలోపుగా ధరకాస్తు దాఖలు చేయని వారి ఆక్రమణలు తొలగించుటకు నిబంధనల ప్రకారం తహసీల్దార్ తగు చర్యలు తీసుకుంటారని గ్రహించవలసినదిగా జాయింట్ కలెక్టర్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

# వృత్తి విద్య కోర్సులు విద్యార్థులకు మంచి భవిష్యత్తు




**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** వృత్తి విద్య కోర్సులు పట్ల విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని నరేంద్రపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి వేణు ప్రకటనలు తెలిపారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఒకేషనల్ కోర్సులో భాగంగా ఎలక్ట్రానిక్ మరియు అగ్రికల్చరల్ ట్రేడ్లో ఇంటర్ షిప్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులను ఫీల్డు ప్రాక్టికల్ నాలెడ్జ్ కొరకు జిల్లాలోని వివిధ వ్యవసాయ క్షేత్రాలకు, గోడౌన్‌లకు, ఎలక్ట్రానిక్స్ సంబంధించిన వివిధ ఎలక్ట్రానిక్ పరిశ్రమలకు తీసుకువెళ్లి అక్కడ జరుగుతున్న పనులన్నీ పరిశీలించి కూలంకశంగా క్షేత్రస్థాయిలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ ఎంఏకే భీమవరం జిల్లా ఒకేషనల్ కోఆర్డినేటర్ కె.రమేష్, వొకేషనల్ ట్రైనర్స్ డి.త్రినాథ్, ఆర్.లక్ష్మీ జ్యోతి, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి ఆదివారం తణుకుకు చెందిన పురాణపండ వెంకట శివ సాయిరామ్, వారి కుటుంబ సభ్యులు రూ.50 వేలు విరాళంగా అందించారు.

వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో 'అంతర్జాతీయ మొక్కల ప్రశంస దినోత్సవ' వేడుకలు



కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక రామారావుపేట వద్ద కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన 'అంతర్జాతీయ మొక్కల ప్రశంస దినోత్సవం' సందర్భంగా, పర్యావరణ ప్రేమికులు మరియు పారిశ్రామికవేత్త అయిన శ్రీనివాస్‌కి మరియు వారి సభ్యులకు పూలమొక్కలు మరియు ఆక్సిజన్ మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా. అడ్డాల మాట్లాడుతూ ఏప్రిల్ 13న "అంతర్జాతీయ మొక్కల ప్రశంస దినోత్సవం" సందర్భంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మొక్కల ప్రేమికులందరు వారి ఇంటికి లేదా కార్యాలయంలోకి కొత్త మొక్కలను తీసుకురావడానికి ఇది సరైన రోజు అని అన్నారు. ఇంట్లో పెరిగే మొక్కలు ఆరోగ్యం మరియు శ్రేయస్సును మెరుగుపరుస్తాయని, అవి మానసిక స్థితిని, సృజనాత్మకతను పెంచుతాయని, ఒత్తిడిని తగ్గిస్తాయని మరియు వాయు కాలుష్య కారకాలను తొలగిస్తాయని తెలిపారు. మొక్కలు కార్బన్ డయాక్సైడ్‌ను తీసుకొని ఆక్సిజన్‌ను ఇస్తాయని అన్నారు. ఖమ్మం గ్రామీణ మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామయ్య, జీవితాంతం మొక్కలు నాటుతూ "వన జీవి"గా పేరు తెచ్చుకున్న పద్మశ్రీ వనజీవి రామయ్య నిన్న గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని, పర్యావరణ పరిరక్షణ కోసం హరిత పోరాటం చేసిన అయన స్ఫూర్తిదాయకమైన వారసత్వాన్ని మనం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు డా.చైతన్య, డా.కృష్ణంరాజు, డా.శ్రీవల్లి, డా.నాగేంద్ర, శ్రీనివాస్, డా. కిరణ్, కిషన్, ప్రదీప్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎస్.కె.కె.ఎం.జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో గల ఎస్.కె.కె.ఎం. జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో మంచి ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ చక్రవర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ సీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలలో మేడిద వేగు ఎంపిసిలో 944, దాడి మేఘన ఎంపిసిలో 943, కొమ్మిరెడ్డి నందిని సిఇసిలో 937, నురుకుర్తి నాగలక్ష్మి 917, పలకల లహరి 901, జూనియర్ ఇంటర్ ఫలితాలలో కేశవరపు నందిని సిఇసి 454, కురుకురి ఐశ్వర్య ఎంపిసి 438, బర్రెల దుర్గాదేవి ఎంపిసి 409 అత్యధిక మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ చక్రవర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కాలేజ్ ఛైర్మన్ కె.వి.ఆర్.మూర్తి, కాలేజ్ డైరెక్టర్లు ఎం.చక్రం, పి.యేసుబాబు, పి.మధుసూదనరావులు విద్యార్థులను, అధ్యాపక సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో కెఎస్ఎన్ కళాశాల ప్రభంజనం



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** కే.ఎస్.ఏన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచరూ జూనియర్ ఇంటర్ లో కె. మోహన్ ఆదిత్య - 463,ఆర్ఎస్. మణికంఠ-462 , ఎ. సుమ వెంకట కళ్యాణి-462 , జి ఎస్ బి. గణేశ్వరరావు-461,బి ఎస్ ఎస్. కృతిక్-460,డిఎంఎస్ చైతన్య -460 ,ఎం రేవతి-460 , పి. వరలక్ష్మి-460 , బఎం. భావన-460లో అత్యుత్తమ మార్కులు సాధించారని సీనియర్ ఇంటర్ లో డి ఎస్ ఎల్. సౌమ్య-985 , జి.రాజా త్రిలోకేశ్-981 , మార్కులు సాధించి అత్యుత్తమ మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ ఆర్.రాధ కృష్ణా తెలియజేశారు. సాధించిన విద్యార్థులను సిబ్బందిని కళాశాల %ూూ% వెంకటేశ్వరరావు , డైరెక్టర్ శ్రీను, కోరోస్పాండెంట్ కుమారిలు అభినదించారు.

# ఎస్వికెపి విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే పితాని

**పెనుగొండ,మేజర్‌న్యూస్:** ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మరియు పితాని వెంకన్న జూనియర్ కళాశాల విద్యార్థులను స్థానిక శాసనసభ్యులు పితాని సత్యనారాయణ అభినందించారని ప్రిన్సిపాల్ కొల్లి వేంకట రామ సూర్యనారా యణ తెలిపారు. ఆదివారం కళాశాల పాలకవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పితాని సత్యనారాయణ బైపీసీలో 984 మార్కులు సాధించిన పెదపూడి సుప్రియ, అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ కోర్సులో 987 మార్కులు సాధించిన కొండవీటి ఆదిత్య యశస్వి, ప్రథమ సంవత్సరం హెచ్ఈసి చదువుతున్న అంధ విద్యార్థి తమ్మిరిసి సుబ్రహ్మణ్యం 463 మార్కులు సాధించినందుకు విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను అభినందించి ఒక్కొక్కరికి 5 వేల రూపాయలు ప్రోత్సాహకాన్ని చెక్కుల రూపంలో అందించారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రులను పాలకవర్గ అధ్యక్షుడు తాడి నాగిరెడ్డి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు, కోశాధికారి ఉద్దగిరి లవ కుమార్, పాలకవర్గ సభ్యులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు , గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుని ఐ.పద్మావతి మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్







**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం చేబ్రోలులో దొరగారి హాస్పిటల్ దగ్గర గజరాజు సీతారామస్వామివారి హాస్పటల్ లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. సంకురాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు పద్మశ్రీ డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి ద్వారా అందిస్తున్న సేవాల వివరాలను డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌కు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని గజరావు సీతారామస్వామి ఆసుపత్రిలో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కంటి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని చేబ్రోలు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సంకురాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు పద్మశ్రీ డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ చేబ్రోలు పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం నిర్వహించిన ఈ కంటి వైద్య శిభిరానికి సుమారుగా 200 మంది కంటి పరీక్షలకు హాజరయ్యారన్నారు. వివిధ పరీక్షల అనంతరం 80 మందికి ఆపరేషన్ల అవసరమైనట్లు డాక్టర్లు గుర్తించారన్నారు. వీరందరికీ కాకినాడ శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి ద్వారా ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిచడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులు పూజారెడ్డి, రహీమ్ మున్నిసా,రావు నవీన్ కుమార్, పి.సత్యనారాయణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

**– జాతీయ చైర్మెన్ అనంతుల శ్రీనివాస్**



**చింతూరు, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండల కేంద్రంలో శ్రీ భాస్కర విద్యానికేతన పాఠశాల ఆవరణంలో అల్లూరి జిల్లా అధ్యక్షులు శాలం కృష్ణ అధ్యక్షతన ఆదివారం మానవ హక్కుల అవగాహనసదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, ఆత్మీయ అథిదిగా చింతూరు సబ్-ఇన్స్పెక్టర్ పి.రమేష్ హజరయ్యారు. ఈ సందర్భంగా అనంతల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యంగం పట్ల, మరియు మానవ హక్కుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి అని సూచించారు. మత గ్రంథాల కంటే రాజ్యంగం చాలా గొప్పదని తెలిపినారు. ప్రతి ఒక్కరికి చదువుకునే హక్కు ఉందని, చదవడటం వల్ల ఆపార జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని, అలాగే మన హక్కుల కోసం తెలుసుకునే వీలు కలుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి టి.రవీంద్రనాథ్, అల్లూరి జిల్లా మహిళ అధ్యక్షురాలు రవ్వ శాంతమ్మ, ఉభయ జిల్లాల ఇన్చార్జి పాయం జయ బాబుదొర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాసి కిషోర్, అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి సవలం పద్మావతి, మిషాలసురేష్,కోరాడరామస్వామి, బి.లక్ష్మణ్, సోడి బాయమ్మ, కుర్సం నాగమణి, ఇరకం నాగమణి, సవలం భద్రయ్య, ఉషారాణి, రాజయ్య, కారం సంకురమ్మ దూబి లక్ష్మణ్, మడివి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాందీ షాపుగా... మారిన "రైస్ మిల్"

**– నాడు ధాన్యపు రాశులతో, రైతుల చిరునవ్వులతో కళ కళ**
**– నేడు మందుబాబుల వికటాట్టహాసములతో విలవిల**
**– ఆధునిక పోకడలకు అద్దం పట్టేలా నిలిచే చిత్రమిది**




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** నాడు ధాన్యపు రాశులతో, రైతుల చిరునవ్వులతో కళకళలాడిన ఆ ప్రాంగణం... నేడు బ్రాందీ బాటిళ్లతో, బీరు సీసాలతో, మందుబాబుల వికటాట్టహాసములతో విలవిలలాడుతూ కనిపిస్తుంది. గత వైభవానికి, నేటి మన జీవన విధాన శైలిలో వచ్చిన విభిన్న మార్పులకు అద్దం పట్టేలా... చరిత్రను ఉటంకిస్తూ ఆ రైస్ మిల్ చెబుతున్న సాక్ష్యమిది.

మనసుకు ఆవేదన కలిగించే ఈ దృశ్యం పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో కనిపిస్తుంది. ధాన్యపు రాశులతో, రైతులు చిరు నవ్వులతో, ఆ ధాన్యపు రాశులను మోసుకు వచ్చే కాడెడ్ల మెడలో గంటల సవ్వడితో అలరారే ఆ ప్రాంగణం... నేడు ఇలా ఒక బ్రాందీ షాపుగా మారిపోవడం ఆవేదన కలిగించే అంశం. నానాటికి దిగజారుతున్న, ఆధునిక పోకడలను సంతరించుకున్న మానవ జీవన విధానాన్ని తెలిపే చిత్రమిది. భారీ వేదికలపై రైతుల గురించి, పాడి పంటల గురించి ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చే మన పాలకులు ఇటువంటి వాటిని ఏమని వర్ణిస్తారో వారికే తెలియాలి. ఆ రైస్ మిల్ యజమానికి ఏం కష్టం వచ్చిందో ఏమో... రైస్ మిల్ నిర్వహణా భారం మోయలేని ఆ యజమాని ఇలా బ్రాందీ షాపు వారికి అద్దెకు ఇచ్చారని అక్కడ వారు చెబుతున్నారు.

ఇది కేవలం కంటికి కనిపించే ఒక ఉదాహరణ మాత్రమే...! ఇలాంటి చిన్న పరిశ్రమలకు చేయూతను అందించి,నిర్వహణ భారాన్నితగ్గించి సరైనప్రోత్సాహకాలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# మహనీయుడు అంబేద్కర్

**– మహనీయుల జయంతి మహెూత్సవంలో పలువురు వక్తలు**



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** జగ్గంపేటలో ఉన్న షాదిఖానలో ఆదివారం దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ప్రజాసేవకులు స్థానిక నిర్వహణ , మానవతావాది, అంబేద్కర్ సిద్ధాంత ప్రచారకులు, ప్రజా సేవకులు నీలపల్లి అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి కాకినాడ జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఒమ్మి రఘురాం, జగ్గంపేట జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ , జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ , స్థానిక సీఐ వైర్ కే శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అని ఆయన కొనియాడారు. అంబేద్కర్ ను ఒక కులానికి చెందిన వ్యక్తిగా కాకుండా,ఒక వర్గానికి చెందిన వ్యక్తి గా కాకుండా , అంబేద్కర్ అందరికీ చెందిన వ్యక్తిగా ఒక సారి ఆలోచన చేయాల్సి ఉందన్నారు. అదే విధంగా రమేష్ మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో ఇద్దరు మహనీయుల జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని వారిలో జ్యోతిరావుపూలే,అంబేద్కర్‌ల జయంతి వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోష కరమన్నారు.అనంతరం సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివలర్పించారు. అనంతరం వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమం తొలుత అమ్మ ఐ కేర్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమం లో వైసీపీ నాయకులు రావుల గణేష్ రాజా , కరుటూరి వీర్రాజు , ఎస్ ఏ గఫూర్ ,రామకుర్తి జగ్గలు , దళిత నాయకులు పులి ప్రసాద్ , మురారి రవి కుమార్, కడితి దత్తు , మద్రి పృథ్వీ రాజు,తిరుపతి మూర్తి,జనసేన నాయకులు కురుమళ్ళ నాగేశ్వరరావు, గవర్ సుధా కర్,కాపవరపు వరప్రసాద్.కిలపర్తి వీరబాబు. తదితరులు పాల్గొన్నారు

# బేతేస్థలో ఘనంగా మట్టల ఆదివారం

**– పురవీధుల్లో మట్టలతో ర్యాలీ చేసిన క్రైస్తవులు**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** యేసు క్రీస్తు జీవించిన చివరి కాలంలో యేరుషలేము వీధుల్లో ప్రయాణం చేసిన సందర్భంగా మట్టల ఆదివారంగా అభివర్ణిస్తారని రావులపాలెం బేతేస్థ ప్రార్థన మందిర పాస్టర్ ఎన్.వి రావు అన్నారు. మండలంలోని రావులపాలెం,ఈతకోట గ్రామాలలో బేతేస్థ మందిరాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మట్టాల ఆదివారం పురస్కరించుకుని ఉదయం ప్రధాన రహదారులు వెంబడి మట్టలు పట్టుకుని, దావీదు కుమారునికి జయము..జయము ప్రభు పేరట వచ్చువాడునే స్తుతింపబడునుగాక అంటూ నినాదాలు తీస్తూ సంఘ విశ్వాసులు ర్యాలీ నిర్వహించారు. పలువురు వాక్యోపదేశకులు యేసు క్రీస్తు పునరుద్ధానం గురించి ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బలియాగము కొరకు బలిపశువును ఊరేగించి బలిపీఠం వద్దకు తీసుకెళ్ళునట్లు, యెరూషలేము వీధుల్లో యేసు ప్రభువు ఊరేగింపుగా ప్రయాణం చేసిన రోజునే మట్టల ఆదివారంగా జరుపుకోవడం జరుగుతుందని పాస్టర్ ఎన్.వి.రావు అన్నారు. ఈ కార్యక్రమంలో దైవజనురాలు మేరీ ప్రియ, పాస్టర్ రక్షణ్ రాజా, సిస్టర్ సువర్ణ, సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.